Downloaded From :http://cbseportal.com/

**SET-4**

**Series JMS**

**Code No. 57**

Roll No. | | | | | | | |

Candidates must write the Code on the title page of the answer-book.

- ఈ ప్రశ్నా పత్రంలో అచ్చు వేసిన **11** పుటలు ఉన్నాయో లేదో చూడండి.
- విద్యార్థి ప్రశ్నా పత్రంలో కుడివైపు ఇచ్చిన కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి.
- **16** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.
- **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్నావళి పత్రంలోని వరుసంఖ్యను రాయండి.**
- ఈ ప్రశ్నావళి పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటాయించడం జరిగింది. ప్రశ్నావళి పత్రాన్ని ఉదయం 10.15 ని యివ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నావళి పత్రాన్ని మాత్రమే చూడాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.

- Please check that this question paper contains **11** printed pages.
- Code number given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **16** questions.
- **Please write down the Serial Number of the question before attempting it.**
- 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this period.

# తెలుగు తెలంగాణ

# TELUGU TELANGANA

*సమయం : 3 గంటలు* — *మొత్తం మార్కులు : 80*

*Time allowed : 3 hours* — *Maximum Marks : 80*



Downloaded From :http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From : http://cbseportal.com/

*This Question Paper is divided into* ***four*** *sections :*

| | |
|---|---|
| Section A : Reading Comprehension | *10 marks* |
| Section B : Writing | *14 marks* |
| Section C : Grammar | *24 marks* |
| Section D : Literature | *32 marks* |

## విభాగం - ఎ

**1.** ఈ కింది గద్యాంశాన్ని చదివి అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం ఎంచుకుని రాయండి : *5×2=10*

తెలుగు మన మాతృభాష, ఎవరికైనాసరే మాతృభాషనుమించిన సంపద మరొకటిలేదు. మన దేశంలో అనేక రాష్ట్రాలు, అనేక భాషలున్నాయి. అనేక జాతులు ఉన్నాయి.ఒక జాతి యొక్క ఆత్మ ఆ జాతి భాషా సాహిత్యాలలో ప్రతిబింబిస్తుంది. అట్లే ఎవరి భాషలు వారికి గొప్పవి. ప్రధానంగా మన దేశంలో హిందీ, గుజరాతీ, బెంగాలీ, మరాఠీ, కన్నడ, తమిళం, పంజాబీ, లాంటి ఎన్నెన్నో భాషలున్నా, అందరూ మన తెలుగు భాషా విశిష్టతను కీర్తించిన వారే ! మన తెలుగు అజంత భాష. ఇలా అచ్చుతోపదం ముగియటం తెలుగు భాషలో తప్ప మరియేభాషలోను కనిపించదు, అదేమన ప్రత్యేకత, మన దేశంలో 'లార్డ్ మెకాలే' అనే ఇంగ్లీషుదొర ఆంగ్ల విద్యావిధానాన్ని, ప్రవేశపెట్టాడు. అది ఈనాడు దేశ మంతా అలుముకున్నది. కాని ఆనాటి ఆంగ్లేయులే మన భాషలోని మాధుర్యాన్ని గమనించి "తెలుగుభాషను" "ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్" అని కీర్తించారు. సి.పి. బ్రౌన్ అనే ఇంగ్లీషుదొర మొదటి సారిగా "వేమన పద్యాలను" ఏర్చి కూర్చి ప్రకటించారు. అంతేకాదు వాటని ఆంగ్ల భాషలోనికి అనువాదం చేశాడు. జర్మన్ దేశీయుడైన మాక్స్ ముల్లర్ వేదాలను ఆంగ్లభాషలోకి అనువదించాడు భారత ఘనతను ప్రపంచానికి చాటాడు.

తెలుగు పద జాలం, పద్య నిద్య ధారణకు సులువు, ప్రపంచ భాషల్లో ఎక్కడాలేని అష్టావధాన, శతావధాన, సహస్రావధాన ప్రక్రియలు తెలుగులో ఉన్నాయి. దేశభాషలందు తెలుగు లెస్స అని కీర్తించిన రాయల అష్టదిగ్గజాలలోని పెద్దన, సూరన, ధూర్జటి మొదలైన వారిలో ఒకడైన భట్టుమూర్తి అష్టవాధాన నిద్యను మొదటిసారిగా ప్రపంచానికి చాటాడు. ఇంతటిప్రశస్తినొందిన తెలుగుప్రాచీన భాషావోదాను దక్కించుకొన్నది.


Downloaded From : http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From :http://cbseportal.com/

**ప్రశ్నలు :**

(i) మన దేశంలో ఆంగ్లవిద్యా విధానాన్ని ప్రవేశపెట్టింది ఎవరు ?

(అ) సి.పి. బ్రౌన్

(ఆ) మార్క్స్ ముల్లర్

(ఇ) లార్డ్ మెకాలే

(ఈ) జాన్ పాల్

(ii) అష్టావధాన విద్యను మొదటి సారిగా ప్రపంచానికి చాటింది ఎవరు ?

(అ) పెద్దన

(ఆ) భట్టుమూర్తి

(ఇ) రాయలు

(ఈ) ధూర్జటి

(iii) ఒక జాతి యొక్క ఆత్మ దేనిలో ప్రతిబింబిస్తుంది ?

(అ) ఆజాతి భాషాసాహిత్యాలలో

(ఆ) ఆజాతి పరం సరలో

(ఇ) ఆజాతి వైవిధ్యంలో

(ఈ) ఇవేవీ కావు

(iv) అజంత భాషా ఏది ?

(అ) హిందీ

(ఆ) తమిళం

(ఇ) తెలుగు

(ఈ) గుజరాతీ


Downloaded From :http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From :http://cbseportal.com/

(v) తెలుగు భాషను "ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్" అని కీర్తించిన వారెవరు ?

(అ) జర్మన్లు

(ఆ) బెంగాలీలు

(ఇ) ఇటాలియన్స్

(ఈ) ఆంగ్లేయులు

## విభాగం – బి

**2.** ఈ కింద సూచించిన పేరు, చిరునామాలతో విషయాన్ని వివరిస్తూ లేఖ రాయండి : *1×6=6*

మెదక్ జిల్లా, అందోలు మండలం, రామన్నగూడెంనివాసి భూమయ్య, తాము చేపట్టిన "స్వచ్ఛ భారత్" కార్యక్రమ–సేనా విశేషాలను వివరిస్తూ "కరీంనగరు" జిల్లా వేములవాడలో నివసిస్తూన్న తనమిత్రుడు రామకృష్ణకు రాసినట్లుగా ఒకలేఖ రాయండి.

**3.** నీపేరు శ్రీకృష్ణ "స్వామి వివేకానందను" గూర్చిన రాష్ట్రస్థాయి వక్తృత్వపు పోటీలో నీకు ప్రథమ బహుమతిగా "బంగారు పతకం" లక్షరూపాయిల నగదులభించింది. చిరకాలపు కృషిఫలించింది. ముఖ్యమంత్రి చేతుల మీదుగా వేలమంది చూస్తుండగా ఆబహుమతి అందుకున్న నీ మనో భావాలను, నాటి ఆనందాన్ని, దినచర్య రూపంలో రాయండి. *1×4=4*

**4.** నీపేరు రాధాలక్ష్మి, హైద్రాబాద్‌లోని "చాదర్ ఘాట్" ప్రభుత్వ పాఠశాలలో 10 వ తరగతి చదువు తున్నావు. ఒక రోజు పాఠశాలకు వెళ్తున్న సమయంలో మధ్యదారిలో వర్షంలో చిక్కు కున్నావు. ఈ క్రింది ఆధారాలతో ఒక దినపత్రికకు వార్తా నివేదిక తయారు చేయండి. *1×4=4*

"గాలివాన సృష్టించిన భీభత్సం, పెనుగాలికి కూలిన హోర్డింగులు, విరిగి రోడ్డకు అడ్డుగా పడిన చెట్లు, దెబ్బ తిన్నవాహనాలు, చెరువులను తలపిస్తున్న రహదారులు, గంటల తరబడి స్తంభించిన ట్రాఫిక్, అస్తవ్యస్తమైన జనజీవనం."


Downloaded From :http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From :http://cbseportal.com/

## విభాగం – సి

**5.** ఈ కింది పద్యపాదానికి గణవిభజన చేసి దిగువ నీయబడిన ప్రశ్నలకు కిందగల జవాబులలో సరియైన దానిని ఎన్నుకొని రాయండి : *3×1=3*

"మాతెల గాణమం దునన మంజుల దివ్య సరస్వతీ ద్యుతుల్"

(i) పై పద్యపాదంలో గల గణాలు ఏవి ?

(అ) స, భ, ర, న, మ, య, వ

(ఆ) భ, ర, న, భ, భ, ర, వ

(ఇ) మ, స, జ, స, త, త, గ

(ఈ) న, జ, భ, జ, జ, జ, ర

(ii) పై పద్యపాదం ఏ వృత్త పద్యానికి చెందినది ?

(అ) చంపకమాల

(ఆ) మత్తేభము

(ఇ) శార్దూలం

(ఈ) ఉత్పలమాల

(iii) పై పద్యపాదంలో యతిమైత్రి ఎన్నవ అక్షరం ?

(అ) 13వ అక్షరం

(ఆ) 10వ అక్షరం

(ఇ) 14వ అక్షరం

(ఈ) 11వ అక్షరం

**6.** క్రింది ప్రశ్నల దిగువ ఇచ్చిన జవాబులలో సరియైన జవాబును ఎంచుకొని రాయండి : *3×1=3*

(i) క్రమాలంకారానికి గల మరొక పేరేమిటి ?

(అ) యథా తథాలంకారం

(ఆ) యథా తత్వాలంకారం

(ఇ) యథాసంఖ్యాలంకారం

(ఈ) యథాక్రమాలంకారం


Downloaded From :http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From :http://cbseportal.com/

(ii) అర్థాంతర న్యాసాలంకార లక్షణం

(అ) సామాన్యమును సామాన్యముతో సమర్థించుట

(ఆ) విశేషమును సామాన్యముతో విభేదించుట

(ఇ) విశేషమును విశేషముతో సమర్థించుట

(ఈ) సామాన్యమును విశేషముతో సమర్థించుట

(iii) అతిశయోక్తి అలంకారానికి ఉదాహరణ :

(అ) వర్షదేవత చినుకు పూలను జల్లింది.

(ఆ) హనుమంతుడు సముద్రమును దాటెను, మహాత్ములకు సాధ్యముకానిది లేదుగదా !

(ఇ) కొండమీది ఆలయశిఖరాలు చుక్కలు తాకుచున్నవి.

(ఈ) అతడు సాక్షాత్తు రుద్రుడేగదా !

**7.** ఈ క్రింది ప్రశ్నలకు దిగువ నిచ్చిన సమాధానాలలో సరైనదానిని ఎన్నుకుని రాయండి : *3×1=3*

(i) అన్యపదార్థ ప్రాధాన్యత గలది :

(అ) ద్విగు సమాసము

(ఆ) రూపక సమాసము

(ఇ) ద్వంద్వ సమాసము

(ఈ) బహుబ్రీహి సమాసము

(ii) "విద్యా ధనము" ఇది ఏ సమాసము ?

(అ) ద్వంద్వ సమాసము

(ఆ) ద్విగు సమాసము

(ఇ) రూపక సమాసము

(ఈ) బహుబ్రీహి సమాసము


Downloaded From :http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From : http://cbseportal.com/

(iii) "పార్వ పరమేశ్వరులు" దీనికి విగ్రహవాక్యం :

(అ) పార్వతి ఇంకా పరమేశ్వరుడు కూడా

(ఆ) పార్వతి కూడా, ఇంకా పరమేశ్వరుడునూ

(ఇ) పార్వతియు, పరమేశ్వరుడును

(ఈ) పార్వతికూడా, పరమేశ్వరుడు కూడా

**8.** ఈ క్రింది ప్రశ్నలకు దిగువ నిచ్చిన సమాధానాలలో సరైనదానిని ఎన్నుకుని రాయండి : *6×1=6*

(i) రుగాగమ సంధికి ఉదాహరణ ఏది ?

(అ) గోపురాలు

(ఆ) పావురాలు

(ఇ) జవరాలు

(ఈ) ఉంగరాలు

(ii) "త్రికములు" అని వేటికి పేరు ?

(అ) ఆ, ఈ, ఏ

(ఆ) ఆ, ఇ, ఏ

(ఇ) ఆ, ఊ, ఏ

(ఈ) అ, ఇ, ఎ

(iii) గ, స, డ, ద, వా దేశము ఎటువంటి పరుషములకు కలుగదు ?

(అ) సాంస్కృతికము మీది తెలుగు పరుషములకు

(ఆ) తెలుగులమీది తెలుగు పరుషములకు

(ఇ) సంస్కృతముమీది సాంస్కృతిక పరుషములకు

(ఈ) తెలుగులమీది సాంస్కృతిక పరుషములకు


Downloaded From : http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From : http://cbseportal.com/

(iv) "ఆమ్రేడితము" అనగా నేమి ?

(అ) ద్విరుక్తము యొక్క పూర్వరూపము

(ఆ) ద్విరుక్తము యొక్క ద్విత్యము

(ఇ) ద్విరుక్తము యొక్క పరరూపము

(ఈ) ద్విరుక్తము యొక్క ద్విరుక్తము

(v) "సుఖపెట్టు" ఇది ఏ సంధికి ఉదాహరణ ?

(అ) పుంప్వాదేశ సంధి

(ఆ) పడ్వాది సంధి

(ఇ) ద్విరుక్త టకార సంధి

(ఈ) గసడదవాదేశ సంధి

(vi) ద్విరుక్తటకారము ఏ, ఏ, శబ్దములలోని "ఱ, డ" లకు ఆదేశముగా వస్తుంది ?

(అ) కుఱు, సెఱు, కడు, చిడు, నడు

(ఆ) కుఱు, తఱు, కడు, నిడు, నుడు

(ఇ) కుఱు, చిఱు, కడు, నుడు, ఎడు

(ఈ) కుఱు, చిఱు, కడు, నడు, నిడు

**9.** కింది వాక్యాలలోని పర్యాయ పదాలను గుర్తించి రాయండి : *3×1=3*

(i) భాస్కరుని వలన ఆరోగ్యం సిద్ధిస్తుంది, సూర్యుని వలన ప్రపంచం మనుగడ సాగిస్తుంది.

(ii) సముద్రమును ఈదుట తేలిక, కానీ "సంసార సాగరమును" ఈదుట కష్టము.

(iii) శరత్కాల చంద్రికలు హాయి నిచ్చును. ఆవెన్నెల విహారము అందరికి ఆనందమే గదా ?


Downloaded From : http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From : http://cbseportal.com/

**10.** కింది జాతీయాలలో **రెండింటికి** అర్థాలు రాసి సొంత వాక్య ప్రయోగం చేయండి : *2×2=4*

(i) వెన్నుపోటు

(ii) అంబట్ల తెడ్డు

(iii) ఆరునూరైనా

(iv) కాకిగోల

**11.** కింది సామెతలలో **రెండింటికి** అర్థాలు రాయండి : *2×1=2*

(i) కోటివిద్యలు కూటి కొఱకే

(ii) కొన్నది బింకెడు, కొసరేదిలొట్టెడు

(iii) గుడ్డి కన్న మెల్లమేలు

(iv) మొక్కై వంగనిది – మ్రానైవంగునా ?

## విభాగం – డి

**12.** కింది ప్రశ్నలలో **రెండింటికి** నూరేసి పదాలలో సమాధానాలు రాయండి : *2×3=6*

(i) "కొత్తబాట" పాఠం ఆధారంగా పల్లెలో వచ్చిన మార్పులను విశ్లేషించండి ?

(ii) అందరు యూనివర్సిటీ ఆచార్యులు ఉండగా ఒక రిటైర్డు రెవెన్యూ ఆఫీసరు "అధ్యక్షత" వహించడమేమిటి ? అనిరచయిత అనుకోవడంలో ఉద్దేశ్యం ఏమిటి ?

(iii) గోల్కొండ పట్టణం అందచందాలు, వైభవం, దాని విశిష్టతలను గురించిరాయండి.

(iv) తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును జాతి చరిత్రలో ఒక అద్భుతమైన ఘట్టంగా ఎందుకు అనుకొంటున్నారు ?


Downloaded From : http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From :http://cbseportal.com/

**13.** ఈ కింది ప్రశ్నలలో ఏవేని **మూడింటికి** అరవయ్యేసి పదాలలో సమాధానాలు రాయండి : *3×2=6*

(i) "అక్కడక్కడ నక్కలు అదనుగాస్తున్నజాడలు కనబడుతున్నవి." అంటే మీకేమి అర్థమయ్యింది ?

(ii) మనుమరాలి మాటలువిని తాతయ్య ఎందుకు అబ్బురపడ్డాడు ?

(iii) పత్రికలలోని సంపాదకీయాలకు, సాధారణ వార్తాంశాలకు మధ్య ఉన్నతేడా ఏమిటి ?

(iv) "గోల్కొండ పాదుషాలు సాహిత్య పోషకులు" ఉదాహరణతో వ్రాయండి.

**14.** ఈ కింది పద్యాలలలో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి : *1×6=6*

(i) ఆకంఠంబగ నిప్పు మాధుకర భిక్షాన్నంబు భక్షింపగా

లేకున్నం గడ నంగలార్చె దవు మేలే ? లెస్స ! శాంతుండవే !

నీకంటెన్ మతిహీనులే కటకటా ! నీవార ముష్టింపచుల్

శాకా హారులుంగంద భోజులు, శిలోంభ ప్రక్రముల్ తాపబల్ ||

(ii) కులమున్ రాజ్యము తేజమున్ నిలుపు మీకుబ్బుండ విశ్వంభరుం

డలతింబోడు, త్రివిక్రమస్ఫురణ వాడై నిండు బ్రహ్మాండముం

గల డేమాన్ప నొకండు ? నాపలుకు లాకర్ణింపు కర్ణంబులన్

వలదీ దానము గనముం; బనుపుమా వర్ణిన వదాన్యోత్తమా !



Downloaded From :http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From :http://cbseportal.com/

**15.** ఈ కింది ప్రశ్నలలో ఏవేని **రెండింటికి** నూరేసి పదాలలో సమాధానాలు రాయండి : *2×3=6*

(i) "జీవన భాష్యం" పాఠ్యాంశం ద్వారా సి.నా.రె. నెలువరించిన విషయాలేమిటి ?

(ii) దాశరథి కృష్ణమాచార్యులవారు తెలంగాణను "వీర తెలంగాణ" అంటూ ఎలా వర్ణించారు !

(iii) శతిక పద్యాలలోని నీతులు నిత్య జీవితంలో ఎట్లా ఉపయోగ పడతాయో విశ్లేషించి రాయండి.

(iv) అలిశెట్టి ప్రభాకర్‌గారు నగరంలోని విశేషాలను తన కవిత ద్వారా ఎలా వివరించారు ?

**16.** ఈ కింది ప్రశ్నలలో **రెండింటికి** నూరు ఇరవయ్యేసి పదాలలో జవాబులు రాయండి : *2×4=8*

(i) త్రిజటకు వచ్చిన కలను సీతాదేవికి ఎట్లా వివరించింది ? ఏమని ధైర్యం చెప్పింది ?

(ii) యువరాజు కావలసిన శ్రీరాముడు ఎందుకు వనవాసానికి వెళ్లవలసి వచ్చింది ?

(iii) రావణుడు సీతాదేవిని ఎట్లు అపహరించెను ?

(iv) హనుమంతుడు సీతను ఎట్లు సందర్శించెను ? ఏమని ఓదార్చెను ?


Downloaded From :http://cbseportal.com/ Courtesy : CBSE